# రాయినైనా కాకపోతిని రామపాదము సోకగా..

**చిత్రం: గోరంత దీపం (1978)**

**పాడినవారు: P సుశీల**

**గీతరచయిత: ఆరుద్ర**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

రాయినైనా కాకపోతిని రామపాదము సోకగా..
బోయనైనా కాకపోతిని పుణ్య చరితము పాడగా!!

రాయినైనా కాకపోతిని రామపాదము సోకగా..
బోయనైనా కాకపోతిని పుణ్య చరితము పాడగా!!

పడవనైనా కాకపోతిని స్వామి కార్యము తీర్చగా..
పాదుకైనా కాకపోతిని భక్తి రాజ్యమునేలగా!!

**చరణం 1:**

అడవిలోపల పక్షినైతే అతివ సీతను కాచనా..
అందువలన రామచంద్రుని అమిత కరుణను నోచనా!!

అడవిలోపల పక్షినైతే అతివ సీతను కాచనా..

అందువలన రామచంద్రుని అమిత కరుణను నోచనా!!

కడలి గట్టున ఉడతనైతే.. బుడత సాయము చేయనా..

కాలమెల్ల రామభద్రుని వేలి గుర్తులు మోయనా!!

రాయినైనా కాకపోతిని రామపాదము సోకగా..

బోయనైనా కాకపోతిని పుణ్య చరితము పాడగా!!

**చరణం 2:**

కాకినైనా కాకపోతిని ఘాతుకమ్మును చేయుచూ..

గడ్డిపోచను శరము చేసే ఘనత రాముడు చూపగా!!

కాకినైనా కాకపోతిని ఘాతుకమ్మును చేయుచూ..

గడ్డిపోచను శరము చేసే ఘనత రాముడు చూపగా!!

మహిని అల్ప జీవులే ఈ మహిమలన్ని చూపగా..

మనిషినై జన్మించినానే మత్సరమ్ములు రేపగా..

మద మత్సరమ్ములు రేపగా!!

పడవనైనా కాకపోతిని స్వామి కార్యము తీర్చగా..

పాదుకైనా కాకపోతిని భక్తి రాజ్యమునేలగా!!

రాయినైనా కాకపోతిని రామపాదము సోకగా..

బోయనైనా కాకపోతిని పుణ్య చరితము పాడగా!!